జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

శనివారం 8, నవంబర్ 2025

www.prajajyothinews.com

## శంషాబాద్ ఫ్లైఓవర్ పై లారీ దగ్ధం

- లారీ క్యాబిన్లో మంటలు చెలరేగి వ్యాపించిన మంటలు
- మంటలను గమనించిన లారీ డ్రైవర్ కిందికి దూకి ప్రాణాలు కాపాడుకున్నాడు
- మంటలను ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది



వివరాలు 5లో..



## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రమాదానికి..

# బాధ్యత వహించాలి

- మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి
- ధర్నా చేసిన వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి
- రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలి
- ఎమ్మెల్సీ జాగృతి అధ్యక్షురాలు కవిత
- పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో ప్రమాద బాధితుల్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

చేవెళ్ల నవంబర్ 07(ప్రజా జ్యోతి): మిర్జాగూడ బస్సు ప్రమాద ఘటనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని ఎమ్మెల్సీ తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బస్సు ప్రమాద బాధితుల్ని ఆమె పరామర్శించారు. ప్రమాదం ఎలా జరిగింది ఎక్కడికి వెళ్తున్నారు వారి కుటుంబ స్థితిగతులు అందుతున్న చికిత్స పై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... చేవెళ్ల బస్సు రోడ్డు ప్రమాదం జరిగి 19 మంది మృత్యువాత పడడం 30 మందికి పైగా గాయాలు కావడం ఎంతో విచారకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మృతి చెందిన గాయపడ్డ వారంతా నిరుపేదలేనని గాయపడ్డ వారికి మరో ఆరు నెలలు చికిత్సలు విశ్రాంతి అవసరమని, వీరికి ఒక్కొక్కరికి పది లక్షల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కేంద్ర రాష్ట్ర

వివరాలు 6లో..


## మృతుల కుటుంబాలకు రూ.కోటి ఇవ్వాలి



వివరాలు 3లో..

## కోర్టు ఆదేశాలు ధిక్కరించి అక్రమ నిర్మాణాలు

- కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



శేరిలింగంపల్లి,నవంబర్ 07 (ప్రజాజ్యోతి: శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గంగారంలో అక్రమ నిర్మాణాలు కోర్టు ఆదేశాలను ధిక్కరించి కూడా పనులు చేయడం ఆశ్చర్యంగా ఉంది. రోడ్డు కూడా లేకుండా బహుళ అంతస్తులు,ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండానే నిర్మిస్తుంటే సర్కిల్ 21 అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. బిల్డర్ పై క్రిమినల్ కేసు కూడా నమోదు చేశామని, మేము చెప్పి

వివరాలు 2లో..

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ

వివరాలు 3లో..



# ప్రతి ఒక్కరూ సేవ భవాని పెంపొందించుకోవాలి బోయిని మహేష్ యాదవ్



**శేరిలింగంపల్లి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి):** ఆఫీస్ పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హాఫీజ్ పేట్ వద్ద బీజేపీ హాఫీజ్ పేట్ డివిజన్ కాంటెస్టడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ జన్మదిన సందర్భంగా ఓల్డ్ హాఫీజ్ పేట్, హుడా కాలనీ,గంగారాం,చందానగర్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో బీజేపీ సీనియర్ నాయకులు కలసి వారికి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కాట్ చేసి తదనంతరం ఆహారం పాకెట్స్ ను పంపిణీ చైయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ రమణయ్య,బీజేపీ జిల్లా నాయకులు రవి గౌడ్ తదితరులు అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవ భవాని పెంపొందించుకోవాలి అని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ సేవ కార్యక్రమాలు చేపట్టి ప్రధాని నరేంద్ర మోదీ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ ఈ సేవ కార్యక్రమంలో మనమందరం ము ందుండి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పని చేయాలని ఈ సందర్భంగా తెలియ ఏజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జగన్ గౌడ, రాజు ముదిరాజ్,బాబు రెడ్డి,శ్రీని వాస్ యాదవ్,పవన్,నర్సింహా యాదవ్,పాలం శ్రీనివాస్, నవీన్,దేవేందర్ దాస్,రాజేష్, రామారావు, సుబ్బారావు,వినయ్,రాజు,శ్రీను, రాములు, కుమార స్వామి,అనిల్,శివ, చందు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి దోమ మోహన్ రెడ్డి


**తలకొండపల్లి నవంబర్ 07 (ప్రజాజ్యోతి)** పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి దోమ మోహన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రములో ఇందిరమ్మ ఇళ్ళకు కాంగ్రెస్ నాయకులతో కలిసి రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి దోమ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేసారు. మండల కేంద్రానికి చెందిన పోతుగంటి నిర్మలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసారు. శుక్రవారం ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి దోమ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. పదేండ్ల కాలంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వకుండా పేదలకు అన్యాయం చేసారనీ వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వంమనీ అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్మని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అయినా లబ్ధిదారులకు 5లక్షల రూపాయలు ప్రభుత్వం




అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ అనంతరం రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి దోమ మోహన్ రెడ్డి రెడ్డి లబ్ధిదారులకు ప్రోసిండింగ్ పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీసేవ మల్లేష్,బోల యాదగిరి,పోతుగంటి గణేష్,పోచారం గిరేందర్ రెడ్డి,పోతుగంటి మల్లేష్,పురుషోత్తం, పోతుగంటి సురేష్,మహేష్,రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశాలు ధిక్కరించి అక్రమ నిర్మాణాలు

## - కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,నవంబర్ 07 (ప్రజాజ్యోతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గంగారంలో అక్రమ నిర్మాణాలు కోర్టు ఆదేశాలను ధిక్కరించి కూడా పనులు చేయడం ఆశ్చర్యంగా ఉంది. రోడ్డు కూడా లేకుండా బహుళ అంతస్తులు,ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండానే నిర్మిస్తుంటే సర్కిల్ 21 అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. బిల్డర్ పై క్రిమినల్ కేసు కూడా నమోదు చేశామని, మేము చెప్పినా ఖాతరు చేయడం లేదని చెప్పడం విచిత్రంగా, నమ్మశక్యంగా లేదు. పోలీసు కేసు పెట్టినవారు పోలీసుల సహాయంతో బిల్డర్ రవి ని అదుపులోకి తీసుకుని అక్రమ నిర్మాణా



లను ఆపి భవిష్యత్తులో ప్రమాదాలు జరుగకుండా చూడడం డీసీగా మీ బాధ్యత. ముందు ముందు ఫైర్ ప్రమాదాలు జరిగితే కనీసం ఫైర్ ఇంజన్ కూడా చేరుకునే పరిస్థితి లేదు. అనుమతులూ లేవు. కోర్టు ఆదేశాలు కూడా పనులు చేసుకునే విధంగా లేవు. ఒకేఒక్కటి సర్కిల్ 21 అధికారుల వైఫల్యం తప్ప మరోటి కనిపించడం లేదు. సంబంధిత అక్రమ నిర్మాణం చివరి స్లాబ్ ఓవైపు వేయడానికి సిద్ధం చేశారు. స్టైటస్కోలో 1, 2 ఫ్లోర్స్ లలో పనులు చేస్తుంటే అధికారులు మౌనం వహించడం కన్నా మీ మీ బాధ్యతల నుండి స్వచ్ఛందంగా తప్పుకోవాలని జనం కోసం డిమాండ్ చేస్తున్నది స్టైటస్కో మెయింటెన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి కోరుతున్నారు.

# సామూహికంగా వందేమాతరం ఆలాపన

**మేడ్చల్, నవంబర్ 7 (ప్రజాజ్యోతి):** వందేమాతర గీతానికి 150 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా శుక్రవారం గుండ్ల పోచంపల్లి భాజపా నాయకులు సామూహిక వందేమాతరం ఆలపించారు, ఈ సందర్భంగా అమరం మోహన్ రెడ్డి మాట్లా డుతూ.. స్వతంత్ర సమరానికి సంకేతం అయినా శబ్దం, దేశం మొత్తం ఒకటే హృదయం ఒకటే శ్వాస అవడానికి కారణమైన గొప్ప శక్తి వందేమాతర గీతమని అయన అన్నారు. బ్రిటీషర్లను వందేమాతరం అనే మాటే బయపెట్టిందని, ఇప్పటికి వందేమాతరం ఆలపించిన నరనారన దేశభక్తి నిండుతుంది అని అయన అన్నారు, కార్యక్రమంలో, మాజీ కౌనలార్లు దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, అమరం సరస్వతి మున్సిపల్ అధ్యక్షులు కావేరి శ్రీధర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి చింతలపూడి రామారావు, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, నాయకులు బట్టికడి నవనీత, సురేష్ ముదిరాజ్, సుంకు నవీన్, బట్టికడి విక్రమ్,ప్రవీణ్ గౌడ్, అభిలాష్, అరుణ్ కుమార్, మరియు ఉపధ్యాల బృందం, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు క్రమశిక్షణతోనే కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలి..!

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు బట్టలు బూట్లు పంపిణీ..!

## మంకాల అన్నపూర్ణ శ్రీశైలం



**నందిగామ,నవంబర్ 07 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులు బాగా కష్టపడి క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంకాల అన్నపూర్ణ శ్రీశైల%శీ% అన్నారు. శుక్రవారం నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామంలో ఉన్న హై స్కూల్లో వందేమాతరం గీతం 150 వ వార్షికోత్సవం సందర్భంగా అదేవిధంగా అన్నపూర్ణ శ్రీశైలం దంపతులు వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని హై స్కూల్ విద్యార్థులకు 228 మంది బ్యాగులు, బూట్లు రెండు జతల సాక్షులు పంపిణీ చేశారు. అనంతరం అన్నపూర్ణ శ్రీశైలంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి, మర్రెడ్డి, గునుగుర్తి రాజశేఖర్, సాములయ్య, బుగ్గ శ్రావణ్, మహేష్, సురేష్, అరవింద్, ప్రవీణ్, రవితేజ, శ్రీను, కార్తీక్, రవి, కుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అపోలో విద్యార్థుల వైట్ కోట్స్ వేడుక






**శేరిలింగంపల్లి,నవంబర్ 07 (ప్రజాజ్యోతి):** అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ %డ% రీసెర్చ్ (ఏఐఎంఎస్ఆర్)లో ఎంబీబీఎస్ 2025 బ్యాచ్ విద్యార్థులకు వైట్ కోట్స్ అందజేశారు. ఈ వేడుకను జూబ్లీహిల్స్‌లో ఉన్న రావినారాయణ రెడ్డి ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథి విచ్చేసిన అపోలో ఆసుపత్రుల ప్రొఫెసర్,సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కేజే రెడ్డి విద్యార్థులకు వైట్ కోట్స్ అందజేశారు. అనంతరం విద్యార్థులు వైద్య వృత్తి నైతికత, సేవా భావానికి ప్రతీకగా ప్రమాణం చేశారు. సమాజ సేవ, రోగి సంక్షేమం, నైతిక విలువలు పాటిస్తామని ప్రతిజ్ఞ తెలిపారు. వైద్య విద్యలో అడుగు పెడుతున్న విద్యార్థుల జీవితంలో వైట్ కోట్ వేడుక ఒక ప్రత్యేక ఘట్టంగా చెప్పవచ్చు. ఇది వైద్యాన్ని ఒక సేవా ధర్మంగా, ఒక నైతిక బాధ్యతగా స్వీకరిస్తున్నామనే సంకల్పానికి ప్రతీకగా నిలుస్తుంది. అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్,రీసెర్చ్ 2025 బ్యాచ్‌కు చెందిన నూట యాభై మంది విద్యార్థులను అధ్యాపకులు వైద్య సమాజంలోకి సాదరంగా ఆహ్వానించారు. అధ్యాపకుల సమక్షంలో వైట్ కోట్స్ ధరిస్తూ వైద్య వృత్తిలో తొలి అడుగు వేశారు. ఈ కార్యక్రమంలో అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ %డ% రీసెర్చ్ సీఓఓ అపర్ణా రెడ్డి, డీన్ డాక్టర్ కే మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ

**- బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ గెలుపుకై ప్రచారం చేస్తున్న రాష్ట్ర మంత్రి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్. యూసుఫ్ గూడా ఎర్రగడ్డ కళ్యాణ్ నగర్ కృష్ణానగర్ వివిధ ప్రాంతాలలో ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని కోరారు. నవీన్ యాదవ్ ప్రతినిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ ఎవరికి ఏ ఆపద వచ్చినా అందరికీ అండదండగా ఉంటూ అందరివాడు అనిపించుకుంటాడు నవీన్ యాదవ్. జూబ్లీహిల్స్ అభివృద్ధి చెందాలంటే నవీన్ యాదవ్ నీ గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్, బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ గౌడ్, పాములేటి యాదవ్, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం ప్రధాన కార్యదర్శి డబ్బు కొట్టు హరిబాబు యాదవ్, గొర్రెల మేకల సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, సినిమా ఆర్టిస్ట్ లక్ష్మీనారాయణ యాదవ్, మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు బిసి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు



## జూబ్లీహిల్స్ ఇంటింటి ప్రచారంలో మారేపల్లి సుధాకర్



**మేడ్చల్, నవంబర్ 7 (ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక నేపథ్యంలో గుండ్ల పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారేపల్లి సుధాకర్ డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేపట్టారు. శుక్రవారం పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని సంజయ్ గాంధీ నగర్ కాలనీలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేయాలని అభ్యర్థించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవును భారీ మెజారిటీతో జూబ్లీహిల్స్ ప్రజలు ఆశీం-ర్వదించాలని మారేపల్లి సుధాకర్ కోరారు.

## ఐ ఐ ఎం సి లో సామూహిక వందేమాతర గీతాలాపన



**ఖైరతాబాద్ నవంబర్ 07(ప్రజా జ్యోతి)** వందేమాతరం గేయం 150 వసంతాల వేడుకలలో భాగంగా ఐ ఐ ఎం సి కళాశాలలో జాతీయ సేవా పథకం యూనిట్ 1,2 ఆధ్వర్యంలో బంకిం చంద్ర చటర్జీ రాసిన ఆనంద్ మఠ్ లోని పూర్తి వందేమాతర గేయాన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్ సి సి క్యాండిడేట్లు కళాశాల విద్యార్థులచే ఆలపింపచేశారు. తదనంతరం కళాశాల ప్రిన్సిపల్ ఎన్ ఎస్ ఎస్ చైర్మన్ కూర రఘువీర్ వందేమాతర గేయం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ మొట్ట మొదటిసారిగా ఈ గేయాన్ని జాతీయ కాంగ్రెస్ మహాసభలో రవీంద్రనాథ్ ఠాగూర్ ఆలపించారన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత మొట్టమొదటి భారత అధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్ ఈ గేయాన్ని జాతీయ గేయంగా ప్రకటించారు. అలాగే విద్యార్థులు విద్య నేర్చుకోవడంతో పాటు ప్రతి ఒక్కరు దేశసేవలో నిమగ్నం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ లు డా. తిరుమలరావు, డా. సంతోషి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎం. సత్యనారాయణ, రామకృష్ణ ఇరుకుల్ల, ఎన్ సి సి ఆఫీసర్ వసంత్ కుమార్, కళాశాల వివిధ విభాగాల విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## వందేమాతరం 150 కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ నవంబర్ 7(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామంలోని లిటిల్ లిల్లీ స్కూల్ లో డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య ఉద్యమంలో "వందేమాతరం" నినాదం ప్రధాన స్ఫూర్తిగా నిలిచిన సందర్భంగా,ఆ గీతం 150 సంవత్సరాల పూర్ణత సాధించినందున దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న వందేమాతరం ఏ150 కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ మెడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమం లో జాన్సీ,అరవింద్,సతీష్,నరేష్,ఎశ్వంత్ పాపయ్య దొర తదితరులు పాల్గొన్నారు.

## మా మేడ్చల్ ప్రజలకు ఏంటి ఈ శాపం?

**- జాతీయ రహదారి విస్తరణ పనులు నిర్లక్ష్యం**

**- కాంట్రాక్టర్ పై పోలీసులకు ఫిర్యాదు చేసిన మేడ్చల్ ప్రజలు**



**మేడ్చల్, నవంబర్ 7 (ప్రజా జ్యోతి)** జాతీయ రహదారి 44 విస్తరణ పనులను కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా చేపడుతున్నారని మేడ్చల్ పట్టణ ప్రజలు ఆరోపించారు. శుక్రవారం పార్టీలకు అతీతంగా నాయకులు, ప్రజలు రోడ్డెక్కి నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి పదుల సంఖ్యలో అమాయకులు రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనంతటికీ కారణం కాంట్రాక్టర్ నిర్లక్ష్యపు వైఖరితో రోడ్డు పనులను నిర్వహించడం అలాగే ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేయించకపోవడంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని మేడ్చల్ ప్రజలు కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఉదయం పూట రోడ్డు పనులను చేపట్టడంపై తీవ్రంగా తప్పు పడుతున్నారు, రాత్రి వేళలో మాత్రమే పనులను చేపట్టేలా ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. జాతీయ రహదారి 44 మేడ్చల్లో అమాయకులకు ఏమి పాషంగా మారిందని చెప్పారు. కాంట్రాక్టర్ పై పోలీసు అధికారులు క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలో పాల్గొన్న నాయకులు, ప్రజలు మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ ప్రజలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## మృతుల కుటుంబాలకు రూ.కోటి ఇవ్వాలి

**-ధర్నా చేసిన వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి**

**రోడ్డు విస్తరణ వేగవంతం చేయాలి**

**- ఎమ్మెల్సీ జాగృతి అధ్యక్షురాలు కవిత వెల్లడి**

**మహేశ్వరం, నవంబర్ 07, (ప్రజా జ్యోతి)**చేవెళ్ల, రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ వద్ద టిప్పర్ %–% ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ కోటి పరిహారం ఇవ్వాలని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో పీఎంఆర్ మెడికల్ కళాశాలలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ప్రమాదం ఏ విధంగా జరిగింది.. ఎక్కడికి వెళ్తున్నారు. వారి కుటుంబ స్థితిగతులు, అందుతున్న చికిత్సపై వాకబు చేశారు. అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చేవెళ్ల బస్సు రోడ్డు ప్రమాదం జరిగి 19 మంది మృత్యువాత పడడం 30మందికి పైగా గాయాలు కావడం ఎంతో విచారకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదంలో మృతిచెందిన, గాయపడ్డ వారంతా నిరుపేదలేనన్నారు. గాయపడ్డ వారికి మరో ఆరు నెలలు చికిత్సలు, విశ్రాంతి అవసరం. వీరికి ఒక్కొక్కరికి రూ. 10 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ప్రమాదానికి ప్రాథమిక బాధ్యత వహించాలన్నారు. ఎన్ హెచ్ 163 లో నిర్మాణ లోపాలు ఉన్నాయన్నారు. ఈ రోడ్డు రెండు వైపులా కుంగిపోయింది. దీనివల్ల వాహనచోదకులు రోడ్డు మధ్యలో నుంచి ప్రయాణించేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ %–% బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణకు నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నాయన్నారు. ఎన్జిటిలో మర్రి వృక్షాలను పరిరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కేసు వేశారు. ఈ కేసును ఉపసంహరింపజేయడంలో ఇన్నాళ్లు గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు అలసత్వం వహించాయన్నారు. హెచ్ 163 విస్తరణను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ రోడ్డు రెండు వైపులా కుంగిపోయింది. దీనివల్ల



వాహనచోదకులు రోడ్డు మధ్యలో నుంచి ప్రయాణించేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ %–% బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణకు నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నాయన్నారు. ఎన్జిటిలో మర్రి వృక్షాలను పరిరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కేసు వేశారు. ఈ కేసును ఉపసంహరింపజేయడంలో ఇన్నాళ్లు గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు అలసత్వం వహించాయన్నారు. హెచ్ 163 విస్తరణను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాద బాధితులు ప్రజలు రోడ్డు విస్తరణ చేపట్టాలని తాండూరు లో ధర్నా చేశారు. వీరి బాధను ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. కానీ ధర్నా చేసిన 30మందిపై కేసులు నమోదు చేయడం పట్ల ఆమె మండిపడ్డారు. నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం ఆమె బస్సు ప్రమాద సంఘటనా స్థలం కు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్శనలో గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కామాక్షి సమేత ఏకామ్రనాథుడి దయ ప్రజలపై సంపూర్ణంగా ఉండాలి : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

**కుత్బుల్లాపూర్ నవంబర్ 7(ప్రజా జ్యోతి)** 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్యనగర్ లోని శ్రీ కామాక్షి సమేత ఏకామ్రనాథ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన నవగ్రహ పునః ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా గత రెండు రోజులుగా ఋత్వికులచే మహా కుంభాభిషేకలు నిర్వహించగా నిర్వహించిన నవగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఏకామ్రనాథ దేవాలయంలో స్వామి వారికి , నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అతి మహిమాన్వితమైన శ్రీ కామాక్షి సమేత ఏకామ్రనాథ స్వామి దయ ప్రజలపై సంపూర్ణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మాణిక్యనగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి. మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్, ఖలీల్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జయేందర్ రెడ్డి, మధు, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, నాగరాజు, ఆలయ కమిటీ సురేష్, సలహాదారులు రామేశ్వర్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి,



నారాయణ రెడ్డి, బీమప్ప, దామోదర్ రెడ్డి, కాలనీ సీనియర్లు కెబిఆర్ ప్రసాద్, డి. పోచయ్య, గోపాల్ రెడ్డి, రాంరెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల విక్రయాన్ని అరికడదాం

## - సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.



**కుత్బుల్లాపూర్ నవంబర్ 7 (ప్రజా జ్యోతి)** జగద్గిరిగుట్ట లో మాదకద్రవ్యాల విక్రయాన్ని అడ్డుకొని గంజాయి లేని జగద్గిరిగుట్టను నిర్మించాలని కోరుతూ నేడు జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయం వద్ద కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మండల కార్యదర్శి కె స్వామిలు, సీనియర్ నాయకులు ఏసురత్నం పాల్గొని నేడు సమాజంలో ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవడమే కాకుండా సమాజంలో అలజడి సృష్టిస్తూ సమాజంలో ప్రశాంతికి అభద్రతకు కారణం అవుతున్న నేపథ్యంలో జగద్గిరిగుట్ట ప్రాంతంలో మాదకద్రవ్యాలను అమ్మడాన్ని అడ్డుకోవడానికి జగద్గిరిగుట్టలోని అన్ని బస్తీల బస్తి పెద్దలు బస్తీ కమిటీ సభ్యులు ప్రజలు కలిసి రావాలని కోరుతూ ఈనెల 11 నాడు జగద్గిరిగుట్టలో పార్టీలకతీతంగా అందర్నీ కలుపుకొని పోయి ఒక సమావేశన్ని నిర్వహిస్తున్నామని కావున ప్రతి సమావేశానికి అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరడం జరిగింది. ఈనెల 11న జరగబోయే సమావేశానికి అందర్నీ ఆహ్వానించడానికి రేపటి నుంచి కార్యక్రమాలను మొదలు పెడతామని దీంతోనైనా జగద్గిరిగుట్టలో మాదకద్రవ్యాలను అరికట్టవచ్చని ప్రజల భవిష్యత్తును కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, బాబు ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, సిపిఐ కోశాధికారి సదానందం, దుర్గయ్య, కే వెంకటేష్, సహదేవ్ రెడ్డి, యువజన నాయకులు కీర్తి, జంబు, చంద్రకాంత్, నారాయణ మేస్త్రి, ఇమామ్, మైనారిటీ నాయకులు హమీద్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులకై రాజీలేని పోరాటం

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్**
**మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ సిఐటియు కమిటీ కన్వీనర్ గా దాసరి బాబు**
**బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ సిఐటియు కమిటీ కన్వీనర్ గా శేఖర్ యాదవ్ కన్వీనర్**








**మహేశ్వరం, నవంబర్ 07,(ప్రజా జ్యోతి)** బాలాపూర్ మండలం సిఐటియు జనరల్ బాడీ సమావేశం స్థానిక మంత్రాల చెరువు దగ్గర గల రైతు బజార్ లో సిఐటియు నాయకులు దాసరి బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రుద్ర కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం సిఐటియు కార్మిక సంఘం నిర్వహిస్తుందని తెలిపారు. సంఘటిత రంగం అసంఘటిత రంగం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రంగాలవారీగా సంఘాలను నిర్మించి కార్మికుల సమస్యలపై పాలకవర్గాలకు బలమైన ఉద్యమాల ద్వారా సిఐటియు గళాన్ని వినిపించి కార్మిక సమస్యలు పరిష్కారం కోసం ఎనలేని కృషి చేస్తుందన్నారు. రంగారెడ్డి జిల్లా సిఐటియు మహాసభలు కాటేదాన్ సిఐటియు కార్యాలయంలో ఈనెల 10,11 తేదీన నిర్వహిస్తున్నామని పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ సిఐటియు నూతన కమిటీని మరియు బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ సిఐటియు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ సిఐటియు కమిటీ కన్వీనర్ గా దాసరి బాబు కన్వీనర్ కార్యవర్గ సభ్యులుగా యాదగిరి చారి ,కిషన్ వెంకయ్య,విజయ్, రమేష్,మాధవరెడ్డి, సత్యం, మోహన్,వేణు, యాదయ్య,జగన్, భారతమ్మ గిరి, ప్రభాకర్,అంజూర,ధనుంజయ, భాగ్యలక్ష్మి ఇద్దరూ కో ఆప్షన్ సభ్యులతో కూడిన 20 మందితో మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ సిఐటియు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ సిఐటియు కమిటీ కన్వీనర్ గా శేఖర్ యాదవ్ కార్యవర్గ కమిటీ సభ్యులుగా చిన్నబాబు,శ్యామ్ కౌసల్య,అనురాధ,నరసింహ, బాలరాజ్, ధనలక్ష్మి శ్రీను, నిర్మల, యాదగిరి ఇద్దరు కోఆప్షన్ సభ్యులతో కూడిన 13 మందితో బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ సిఐటియు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందించిన గీతం వందేమాతరం

**-బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**
**బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్యాలయంలో వందేమాతరం గీతం ఆలపించిన కమిషనర్, సిబ్బంది**




**రాజేంద్రనగర్, నవంబర్ 07 (ప్రజా జ్యోతి)** జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిచిన గీతం వందేమాతరం గీతం అని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. జాతీయ గేయం వందేమాతరానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వందేమాతర గీతాన్ని ఆలపించిన మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, సిబ్బంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న ఈ అద్భుతమైన గేయం 150 సంవత్సరాల వేడుకలు 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయనీ అన్నారు. ఈ సందర్భంగా వందేమాతరం గీతానికి సంబంధించిన ప్రత్యేకతను వివరించారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7న అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చరిత్ర తెలిపారు. ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చిందని అన్నారు. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీకి సంబంధించిన వివిధ సెక్షన్ల అధికారులు, అసిస్టెంట్లు,వార్డు అధికారులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

**హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెంకు కాలనీవాసుల ఫిర్యాదు**
**విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవన్న కళ్లెం**



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 07 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని అరుణోదయ కాలనీలో పారిశుద్ధ్య కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించకుండా విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ ఉండడంతో కాలనీలో ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయి తీవ్రదుర్గంధం వ్యాపిస్తుందని కాలనీవాసులు హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కి ఫిర్యాదు చేయడంతో కాలనీవాసులతో కలసి ఆయన కాలనీలో పర్యటించారు. కాలనీలో పారిశుద్ధ్య పనుల తీరుపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ పరిధిలో ఎక్కడైనా పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పారిశుద్ధ్య పనుల్లో కార్మికులు అలసత్వం ప్రదర్శిస్తే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడి పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ కాలనీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ నవంబర్ 7 (ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ లో సూర్యదేవర గార్డెన్స్ లో శంబిపూర్ నివాసులు అర్కల జీతయ్య ముదిరాజ్ కుమార్తె మరియు నర్సింగ్ రావు గార్డెన్స్ లో మల్లంపేట్ నివాసులు మాలా స్వామి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మల్లంపేటలోని నూతనంగా ఏర్పాటు చేసిన కోకా డిలైట్స్ బేకరీని వారు ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, శామీర్ పేట్ హనుమంత్ రావు, మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్పేట్ రంగయ్య, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, మరియు స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్‌లో చెట్ల కటింగ్ కార్యక్రమం ఏనుగుల తిరుపతి.



**బోయిన్‌పల్లి, నవంబర్ 7 (ప్రజాజ్యోతి):** ఓల్డ్ బోయినపల్లి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్‌లో శుక్రవారం చెట్ల కొమ్మలు కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. స్థానికుల అభ్యర్థన మేరకు అడ్డుగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఎనుగుల తిరుపతి పాల్గొన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు గోవిందు బాలరాజు, రాజు ముదిరాజ్, ఇగుర్ల మల్లేష్, దగ్గురాజు ఒగ్గు శ్రీధర్, వేముల నరసింహ, ఇట్టబోయిన శ్రీను, మునిపాల శ్రీనివాస్, చరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



**మహేశ్వరం, నవంబర్ 07, (ప్రజా జ్యోతి)**జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్‌లో జూబ్లిహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ చేయి గుర్తుపై ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, సిద్ధేశ్వర చారి, గిరి ముదిరాజ్, కృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఉపాధి పనుల కోసం గ్రామసభ

### -గ్రామంలో 64 పనులను గుర్తించాం

### -పంచాయతీ కార్యదర్శి వీరప్ప



**తాండూరు నవంబర్ 7 ప్రజా జ్యోతి:-** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు కోసం కూలీలకు వందరోజుల పని కల్పించడం కోసం గాను గ్రా మం గ్రామపంచాయతీ పరిధిలో మొత్తం 64 పనులను గుర్తించామని చెన్గేష్ పూర్ పం చాయతీ కార్యదర్శి వీరప్ప చెప్పారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి వీరప్ప సమక్షంలో ఉపా ధి హామీ కూలీలతో గ్రామ సభ నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఇట్టి సభలో మొ త్తం 64పనులపై చర్చించడం జరిగిందని చెప్పారు. ఇప్పటికే గుర్తించిన పనులతో పాటుగా చెన్గేష్ పూర్, కోనాపూర్ గ్రామాలకు చెందిన రైతులు పనులకోసం (పొలంలో) దరఖాస్తులు చేసుకోడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిఏ భూపతి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# శంషాబాద్ ఫ్లైఓవర్ పై లారీ దగ్ధం

- లారీ క్యాబిన్లో మంటలు చెలరేగి వ్యాపించిన మంటలు
- మంటలను గమనించిన లారీ డ్రైవర్ కిందికి దూకి ప్రాణాలు కాపాడుకున్నాడు
- మంటలను ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది



**రాజేంద్రనగర్, నవంబర్ 07 (ప్రజా జ్యోతి)** నడుస్తున్న లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగి దగ్ధమైన ఘటన శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫ్లైఓవర్ పై చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్నగర్ నుండి లారీ డ్రైవర్ మహమ్మద్ సద్దాం (%టూ 05 ఖదీ% 4389) లారీలో 772 బస్తాల సజ్జల సీడ్స్ తో మేడ్చల్ మల్కాజ్గిరి నుండి కర్ణాటకకు వెళుతున్న లారీ శంషాబాద్ లోని పోలీస్ స్టేషన్ ముందు ఉన్న ఫ్లైఓవర్ పై వెళుతుండగా ఒక్కసారిగా లారీ క్యాబిన్లో మంటలు చెలరేగాయి దాన్ని గమనించిన లారీ డ్రైవర్ లారీ నుండి కిందికి దూకి ప్రాణాలు కాపాడుకున్నాడు. అందరు చూస్తుండగానే లారీ దద్దమవుతుండడంతో శంషాబాద్ మున్సిపాలిటీ చెందిన వాటర్ ట్యాంకర్ వచ్చి మంటలను అదుపు చేసింది, అనంతరం అగ్ని మాపక సిబ్బంది వచ్చి మంటలను పూర్తిగా ఆర్పి వేసింది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రాణా నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. లారీలో ఉన్న 772 సజ్జల సీడ్స్ బస్తాలు 150 సజ్జల సీడ్స్ బస్తాలు పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న ఎయిర్పోర్ట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో వందేమాతరం గీత ఆలాపన

- పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, సిబ్బంది



**రాజేంద్రనగర్, నవంబర్ 07 (ప్రజా జ్యోతి)** జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిచిన గీతం వందేమాతరం గీతం అని నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. జాతీయ గేయం వందేమాతరానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో వందేమాతర గీతాన్ని ఆలపించిన మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న ఈ అద్భుతమైన గేయం 150 సంవత్సరాల వేడుకలు 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వం-కు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయనీ అన్నారు. ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నాగేంద్రబాబు, శ్రీనివాస్, డిఈ నరేష్, మున్సిపాలిటీకి సంబంధించిన వివిధ సెక్షన్ల అధికారులు, అసిస్టెంట్లు, వార్డు అధికారులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలి

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం నిర్వహించిన
- కందుకూరు మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



**మహేశ్వరం, నవంబర్ 07, (ప్రజా జ్యోతి)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని కందుకూరు మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచెన్న గారి లక్ష్మారెడ్డి పిలుపు మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా, నేడు కందుకూరు మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి గూడ డివిజన్ లో ప్రచారం నిర్వహించడం జరిగింది. మహేశ్వరం నియోజకవర్గం నుండి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోధ పాండు రంగారెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్, చంద్రశేఖర్ రెడ్డి, సూరసాని గోపాల్ రెడ్డి, కందుకూరు గ్రామ అధ్యక్షులు గాదె కుమార్, మొహమ్మద్ రహీమ్ అధిక సంఖ్యలో కార్యకర్తలు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా బొక్క జంగారెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గారి విజయం కోసం ప్రతి డివిజన్‌లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తామని, ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, కాంగ్రెస్ గెలుపు కోసం సమష్టిగా కృషి చేస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు జిల్లాలు, నియోజకవర్గాలు డివిజన్‌ల నుండి వచ్చిన అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రమాదానికి బాధ్యత వహించాలి

- మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి
- ధర్నా చేసిన వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి
- రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలి
- ఎమ్మెల్సీ జాగృతి అధ్యక్షురాలు కవిత
- పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో ప్రమాద బాధితుల్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత







**చేవెళ్ల నవంబర్ 07(ప్రజా జ్యోతి):** మిర్జాగూడ బస్సు ప్రమాద ఘటనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని ఎమ్మెల్సీ తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బస్సు ప్రమాద బాధితుల్ని ఆమె పరామర్శించారు. ప్రమాదం ఎలా జరిగింది ఎక్కడికి వెళ్తున్నారు వారి కుటుంబ స్థితిగతులు అందుతున్న చికిత్స పై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... చేవెళ్ల బస్సు రోడ్డు ప్రమాదం జరిగి 19 మంది మృత్యువాత పడడం 30 మందికి పైగా గాయాలు కావడం ఎంతో విచారకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మృతి చెందిన గాయపడ్డ వారంతా నిరుపేదలేనని గాయపడ్డ వారికి మరో ఆరు నెలలు చికిత్సలు విశ్రాంతి అవసరమని, వీరికి ఒక్కొక్కరికి పది లక్షల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రమాదానికి ప్రాథమిక బాధ్యత వహించాలన్నారు. ఎన్ హెచ్ 163 లో నిర్మాణ లోపాలు ఉన్నాయని ఈ రోడ్డు రెండు వైపులా కుంగిపోయిందని దీనివల్ల వాహన చోదకులు రోడ్డు మధ్యలో నుంచి ప్రయాణించేందుకు ప్రయత్నిస్తున్నారని దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణకు నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయి సంవత్సరాలు గడిచాయని ఎన్జీటీలో పర్యావరణ ప్రేమికులు కేసు వేశారని ఈ కేసును ఉపసంహరించడంలో ఇన్నాళ్లు గత బిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు అలసత్వం వహించాయన్నారు. బీజాపూర్ హైవే విస్తరణ వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.

**రోడ్డు విస్తరణ కోసం ధర్నా చేసిన వారిపై కేసులు ఎత్తివేయాలి**

రోడ్డు ప్రమాద బాధితులు ప్రజలు రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని తాండూరులో ధర్నా చేశారు. వీధి బాధను ప్రభుత్వం అర్థం చేసుకోవాలి కానీ ధర్నా చేసిన 30 మందిపై కేసులు నమోదు చేయడం పట్ల ఆమె మండిపడ్డారు. నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం బస్సు ప్రమాద సంఘటన స్థలం కు వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# జీవ వ్యర్థాల నుంచి ఆరు గంటల్లో జీవ ఎరువులు

## వియత్నాం సంస్థతో పిజెటిఎయు కీలక అవగాహన ఒప్పందం

## హాజరు అయిన వియత్నాం డిప్యూటీ అంబాసిడర్ తరణ్ తనహ్ టన్గ్

## యూరియాకు రానున్న ఏళ్లలో ఇదే ప్రత్యామ్నాయం - పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్య




**రాజేంద్రనగర్, నవంబర్ 07 (ప్రజా జ్యోతి)** యూరియాకు రానున్న ఏళ్లలో జీవ ఎరువులు ప్రత్యామ్నాయం అని పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్య పేర్కొన్నారు. భారతదేశంలోని వియత్నాం రాయబార కార్యాలయం డిప్యూటీ రాయబారి తరణ్ తనహ్ టన్గ్, వియత్నాం దేశానికి చెందిన %దీ×ూబౌ్‌–ఎ×జుచీూవీ, జజుూాజుఃఎ×జూవీ ఎ×జుచీ% లు తమ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. పరిపాలన భవనంలో పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తో భేటీ అయ్యారు. రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్, ఇతర విశ్వవిద్యాలయ అధికారులు ఈ భేటిలో పాల్గొన్నారు. వ్యవసాయ, ఉద్యాన పంటల వ్యర్థాలు, మాంసం వ్యర్థాలు, గుర్రపు డెక్క తదితర అన్ని జీవ వ్యర్థాల నుంచి జీవ ఎరువుల్ని ఆరు గంటల్లో తయారు చేసే పరిజ్ఞానాన్ని మరియు యంత్ర పరికరాన్ని %దీ×ూబౌ్‌ ఎ×జుచీూవీ% సంస్థ నుంచి పిజెటిఎయు కి ఉచితంగా అందించే అవగాహన ఒప్పందంపై రెండు సంస్థలూ ఒప్పందం కుదుర్చుకున్నాయి. తెలంగాణకు చెందిన పిజెటిఎయుతో కుదుర్చుకున్న ఈ ఒప్పందం భారతదేశంలోనే తొలిసారి అని భారత దేశంలోని వియత్నాం డిప్యూటీ అంబాసిడర్ తరణ్ తనహ్ టన్గ్ మరియు %దీ×ూబౌ్‌ ఎ×జుచీూవీ జజుూాజు ఎఃఎ×జూవీః×జుచీ% తెలిపారు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 12 దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని ఇది 13వ ఒప్పందం అని వివరించారు. ఎన్నో ఏళ్ల పరిశోధనల తర్వాత ఈ పరిజ్ఞానాన్ని ఈ సంస్థ కనుగొన్నదని వైస్ ఛాన్సలర్ జానయ్య అన్నారు. జీవ వ్యర్థాల నుంచి జీవ ఎరువులు ఇప్పటికే తయారు చేస్తున్నారనీ కానీ ఆ ఎరువుల తయారీకి అనేక రోజుల సమయం పడుతుందనీ ఈ సంస్థ అందించే పరిజ్ఞానంతో 6 గంటల్లోనే జీవ ఎరువులు తయారవుతాయని జానయ్య వివరించారు. రాష్ట్రంలో యూరియా వినియోగం చాలా అధికమయ్యిందని.. ఆ వినియోగం తగ్గించవలసిందిగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో రైతులలో అవగాహన తీసుకురావడానికి విశ్వవిద్యాలయం కృషి చేసిందని ఆయన తెలిపారు. అయితే రైతులు యూరియాకు ప్రత్యామ్నాయం అడుగుతున్నారని జానయ్య తెలిపారు. ఈ జీవ ఎరువులు అందుకు తగిన ప్రత్యామ్నాయం అని జానయ్య వివరించారు. విశ్వవిద్యాలయంలో %దీ×ూబౌ్‌ ఎ×జుచీూవీ% రెండేళ్ల పాటు ఉచితంగా యంత్రాలు ఏర్పాటు చేస్తుందని జానయ్య పేర్కొన్నారు. రెండేళ్ల తర్వాత ఈ జీవ ఎరువులు ఉత్పత్తులని అన్నీ కోణాల నుంచి విశ్వవిద్యాలయం మదింపు చేసి రైతాంగానికి పెద్ద ఎత్తున అందించడానికి కృషి చేస్తామని జానయ్య తెలిపారు. జీవ వ్యర్థాలను జీవ ఎరువుల తయారీకి వినియోగించడం వల్ల ప్రకృతిలో కాలుష్యం తగ్గుతుందని, రైతులు రసానిక ఎరువుల వాడకం తగ్గిస్తారని జానయ్య విశ్వాసం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రభుత్వాలపై రాయితీల భారం తగ్గుతుందని భూసార క్షీణత తగ్గుతుందని జానయ్య తెలిపారు.

# సప్తశక్తి సంగం సమృద్ధ భారత్ వైపు స్ఫూర్తిదాయక అడుగు

## బడంగ్పేట్ శిశు మందిర్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థులు






**మహేశ్వరం, నవంబర్ 07, (ప్రజా జ్యోతి)** విద్యా భారతి అఖిల భారతీయ శిక్ష సంస్థ అనుబంధ సంస్థ శ్రీ సరస్వతి శిశు మందిర్, బడంగ్పేట్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో "సప్తశక్తి సంగం" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో "సమృద్ధ భారత్" సాధనకు అవసరమైన సప్తశక్తులను జాగృతం చేయడం ప్రధాన ఉద్దేశ్యంగా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రసంగకర్తలు ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించడంలో మహిళల బాధ్యతను నొక్కిచెప్పారు. సమాజ అభివృద్ధి, సాంస్కృతిక విలువల పరిరక్షణ, విద్యా శక్తి, ఆర్థిక స్వావలంబన వంటి అంశాల్లో మహిళలు ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ శిశు మందిర్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని సప్తశక్తుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

# ప్రతీ పేదవారి సొంతింటి కల నెరవేర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్



**శామీర్ పేట్, నవంబర్ 07, (ప్రజాజ్యోతి)** పేదవారి సొంతింటి కల నెరవేర్చాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. శుక్రవారం మూడుచింతలపల్లి మున్సిపాలిటి కేశవరంలో మొహమ్మద్ ఆసియా కి మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ళు పూర్తి కావడంతో గృహప్రవేశ పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబం సొంత ఇంటిలో నివసించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని దానికి అనుగునంగానే రేవంత్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, గత ప్రభుత్వంలో పేదలకు ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని, మాయ మాటలు చెప్పి పదేళ్లు గడిపారని రేవంత్ సర్కార్ అధికారంలోకి రాగానే మేడ్చల్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ కృషితో పెద్ద ఎత్తున ప్రతీ అర్హునికి ఇళ్ళు మంజూరు చేసిందని అన్నారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారికి కూడా మంజూరు చేపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, గ్రామ అధ్యక్షుడు శేఖర్, కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణ, వీరేశం, మల్లేష్ యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మల్లేష్ యాదవ్, రామ స్వామి, మైనారిటీ నాయకులు యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- మృతుని కుటుంబానికి ఏడు లక్షల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే యాదయ్య**



**చేవెళ్ల నవంబర్ 07(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మిర్జాగూడ బస్సు ప్రమాద ఘటనలు మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిర్జాగూడ బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా సేడం తాలూకా భానూరు గ్రామానికి చెందిన నాగమణి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏడు లక్షల ు విలువగల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బస్సు ప్రమాద ఘటన చాలా దురదృష్టకరమని 19 మంది మరణించడం చాలా బాధాకరమన్నారు. బస్సు ప్రమాద ఘటన చాలామంది కుటుంబంలో కన్నీటిని మిగిల్చి ందన్నారు. చనిపోయిన మనిషిని తీసుకురాలేము ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి అండగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం 7 లక్షల రూపాయల నష్టపరిహారం అందించిందని తెలిపా రు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ, చేవెళ్ల తహసిల్దార్ బి కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

## కుంట్లూరు ప్రభుత్వ హైస్కూల్లో వందేమాతరం గీతాలాపన



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 07 (ప్రజాజ్యోతి)** వందేమాతరం జాతీయ గీతానికి 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులతో కలసి ముక్త కంఠంతో వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ గుర్తింపు భావన వలస పాలనపై ప్రతిఘటన పెరుగుత ున్న నాటి కాలంలో వందేమాతరం మాతృభూమిని బలం శ్రేయస్సు దైవత్వానికి ప్రతీకగా మార్చింది అన్నారు. జాతీయ సమైక్యత ఆత్మగౌరవాన్ని పెంపొందించిందని,ఆ తర్వాత కొద్ది కాలంలోనే ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారిందన్నారు. జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమం లో అధ్యాపక బృందం అరుణ సురేఖ,శ్రీదేవి,రమాదేవి, రామ్మోహన్ రెడ్డి,సతీష ్,మురళీకృష్ణ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ ఆరాంఘర్ చౌరస్తాలో ఆర్టీసీ బస్సును డీకొన్న డిసిఎం

**- తప్పిన పెను ప్రమాదం**

**- పలువురికి గాయాలు ఆసుపత్రికి తరలింపు**

**- షాద్ నగర్ నుంచి హైదరాబాద్ వైపు వెళుతుండగా ఘటన**



**రాజేంద్రనగర్, నవంబర్ 07 (ప్రజా జ్యోతి)** వరుస రోడ్డు ప్రమాదాలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇప్పటికే చేవెళ్ల బస్సు-టిప్పర్ ప్రమాదం మిగిల్చిన విషాదం మరువక ముందే మరికొందరు డ్రైవర్లు.. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ లో ఆర్టీసీ బస్సును వెనుక నుంచి డీసీఎం ఢీకొట్టడంతో పెద్ద ప్రమాదం తప్పింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరాం ఘర్ చౌరస్తా దగ్గర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. షాద్ నగర్ నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును వెనుక నుంచి వేగంగా వచ్చిన డీసీఎం వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులోని ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డా రు. గాయవ డిన వారిని వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్, కండక్టర్ల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మసీదు సమీపంలో ముస్లిం సోదరులకు కరపత్రాలు అందజేసిన ఎమ్మెల్యే, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

**- ఎన్నికల ప్రచారంలో బిజీ బిజీగా బిఆర్ఎస్ నాయకులు**



**బోయిన్‌పల్లి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఎర్రగడ్డ పరిధిలోని శుక్రవారం సుల్తాన్ నగర్, నేతాజీ నగర్ మసీదు సమీప ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఎర్రగడ్డ బూత్ నంబర్లు 401 నుండి 407 వరకు ఇన్‌చార్జ్‌గా ఉన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. మసీదు సమీపంలో ముస్లిం సోదరులకు కరపత్రాలు అందజేస్తూ, నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేయండి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రి జంగయ్య, మేకల హరినాథ్, ఇర్ఫాన్, మట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతర గీతం దేశ సమైక్యతను చాటింది

**- చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ కన్వీనర్ మల్లారెడ్డి**

**- అత్తాపూర్ లో వందేమాతరం గీతాలాపన**



**రాజేంద్రనగర్, నవంబర్ 07 (ప్రజా జ్యోతి)** వందేమాతర గీతం దేశ సమైక్యతను చాటి చెప్పిందని చేవెళ్ళ పార్లమెంట్ బిజెపి కన్వీనర్ మల్లారెడ్డి అన్నారు. వందేమాతర%శీ% గేయం ఆలపించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వందేమాతర గీతాలపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి మరియు బీజేపీ నాయకులు హాజరై గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బంకిమ్ చంద్ర చటర్జీ గారు 18 75లో నవంబర్ 7న ఈ స్వాతంత్ర ఉద్యమం లో అప్పట్లో ఈ గేయం స్వాతంత్ర ఉద్యమంలో కీలకంగా మారింది అన్నారు. అదేవిధంగా 150 సంవత్సరాలు ఆయన సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు వందేమాతర గీతాలు పనిచేసే దేశ ఐక్యతను చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కొమురయ్య, విజయ్ కుమార్, రాజు, పైల్వాన్, కిరణ్ చారి, మణికంఠ, అనురాధ, హరి నాథ్, మల్లేశ్ చారి, సుధాకర్ రెడ్డి, పుల్లారెడ్డి, వరదరాజు రెడ్డి, జనార్దన్ రెడ్డి, శ్రీకాంత్ చారి, సాయి యాదవ్, సహదేవరెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్, సతీష్, సోల్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఈ రోడ్డునా ప్రయాణిస్తే ప్రమాదం ఖాయం

**- ప్రమాదకరంగా ఉన్న రోడ్డును పట్టించుకోరా**

**- ఈ రోడ్డుపై అధికారులకు నాయకులకు ఎందుకు నిర్లక్ష్యం**

**- వెంటనే జన్నాయి గూడ రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి**





**మహేశ్వరం, నవంబర్ 07,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంజన్నాయి గూడ ఈ రోడ్డునా ప్రయాణిస్తే ప్రమాదం ఖాయం అని తెలిసిన అధికారులు నాయకులు పట్టించుకోకపోవడం శోచనీయంగా ఉందని జన్నాయి గూడ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. రావిరాల ఔటర్ సర్వీస్ రోడ్డు నుండి జన్నాయి గూడ, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి వెళ్లేదారి ఇదే కావడంతో నిత్యం భక్తులు గ్రామానికి వెళ్లే ప్రజలు అదేవిధంగా అయ్యప్ప స్వాములు ఈ రోడ్డు గుండా ప్రయాణం చేయాల్సి ఉంటుంది. రోడ్డు ప్రమాదకరంగా ఉండడంతో ఆలయానికి వెళ్లే భక్తులు గ్రామానికి వెళ్లే ప్రజలు నిత్యం భయపడకుండా రోడ్డు గుండా ప్రయాణించాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు చెప్పినా అధికారులు నాయకులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఎందుకు ఈ రోడ్డు మరమ్మతులు చేపట్టడం లేదని ఎందుకు పట్టించుకోవడంలేదని



ఆలయా నికి వచ్చే భక్తులు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన మాకేంటి సంబంధం అన్నట్టు అధికారులు నాయకులు ఉన్నారని ఎందుకు రోడ్డు మరమ్మతు పనులు చేపట్టడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

# రోడ్లమీద చెత్తవేయకుండా ప్రజలలో అవగాహన కల్పించాలి

### - ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, నవంబర్ 07 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్, గురుగోవింద్ సింగ్ నగర్ లలో డ్రైనేజీ లైన్ పుడుకపోయి డ్రైనేజి నీరు రోడ్డుపైన పొంగుతుదన్న విషయాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ జిహెచ్ఎంసి సిబ్బందితో ఎయిర్ టెక్ యంత్రం సహాయంతో పూడికను తీయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో పారిశుధ్య సమస్య ఎక్కువగా ఉందని అన్నారు. చెత్తను రోడ్ల మీద లేదా బిల్డింగ్ ల మధ్యలో వేయడం వల్ల మీరు మీ పిల్లలు రోగాల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి.. మీరందరు మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్తా, పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. చెత్తను నాలాలలో గాని, రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలను కోరారు. సిబ్బంది, కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు.



కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, రాందాస్ గౌడ్, యాదగిరి, సంగమేష్, రాజుగౌడ్, సత్యరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి సైన్స్ ఫెయిర్ దోహద పడుతాయి



**బోయిన్ పల్లి, నవంబర్ 07. (ప్రజా జ్యోతి):** సి బి ఎస్ ఈ ప్రాంతీయ సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ అనేది విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి, వారి జ్ఞానాన్ని ప్రదర్శించడానికి సీబీఎస్ఈ నిర్వహించే ఒక కార్యక్రమం అని జాతీయ స్థాయిలలో జరుగుతాయి స్థాయి లో జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ విజయవాడ రీజినల్ అధికారి రమేష్ మేనన్ అన్నారు . సికింద్రాబాద్ బోయినపల్లి సీతారాంపురం లోగల సెయింట్ పీటర్స్ హై స్కూల్ లో రీజినల్ సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ పోటీలు రెండు రోజులపాటు జరిగింది ఈ పోటీలలో వివిధ ప్రాంతాలకు చెందిన 170 సీబీఎస్ఈ పాఠశాలలు పాల్గొన్నాయి శుక్రవారం జరిగిన ముగింపు వేడుకలకు విజయవాడ రీజినల్ అధికారి రమేష్ మేనన్ ముఖ్య అతిథిగా పాల్గొని సెయింట్ పీటర్స్ విద్యాలయాల కరస్పాండెంట్ ఆల్ఫోన్స్ రెడ్డి కలిసి కార్యక్రమాన్ని ప్రారం భించారు ,అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు రకాల నమూనాలకు పరిశీలించి విద్యార్థులను ప్రసంశించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఆతిథ్యమిచ్చిన సెయింట్ పీటర్స్ హై స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. విక్షిత,ఆత్మనిర్భర్ భారత్ లో భాగమేనని అన్నారు. విద్యార్థులు కొత్త ఆలోచనలను ప్రస్తుత భావనలతో అనుసంధానించి వారి జ్ఞానాన్ని ప్రదర్శించే వేదికను అందించడము ఈ ప్రదర్శన ముఖ్య ఉదేశమని పేర్కొన్నారు. సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ అనేది విద్యార్థులు శాస్త్రీయ భావనలను ప్రదర్శించడానికి, ప్రయోగాలు చేయడానికి నమూనాలను రూపొందించడానికి ఒక వేదిక అన్నారు. ఇది విద్యార్థులు విజ్ఞాన శాస్త్రం, ఇంజనీరింగ్ రంగాల్లో తమ అవగాహనను, సృజనాత్మకతను ప్రదర్శించే ఒక కార్యక్రమం. ఇందులో భౌతిక, రసాయన, జీవ, పర్యావరణ శాస్త్రాల వంటి వివిధ విభాగాల ప్రాజెక్టులు పైనే విదేర్థులు ద్రుష్టి సారించడానికి ఈ ప్రదర్శనలు ఎంతో ఉపయోగ పడుతాయని అన్నారు అనంతరము విజేతలకు బహుమతులను అందజేసి అభినదించారు స్వచ్ఛని ఆక్సిజన్ కోసం అపార్ట్మెంట్ లలో మొక్కల పెంపకం పైన విద్యార్థులు ప్రద్శించిన మోడల్ అందరిని ఆకట్టుకున్నాయి కార్యక్రమం లో పాటశాల ప్రిన్సిపాల్ సువర్ణ , డైరెక్టర్ అరుణ రెడ్డి , విద్యార్థుల తల్లిదండ్రులు , ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# చందాలు వేసుకుని రోడ్డుపై గుంతలు పూడ్చివేత

- చన్వల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతల మయం
- పట్టించుకోని అధికారులు పాలకులు
- గ్రామ యువకులు అంతా కలిసి చందాలు వేసి రోడ్లపై గుంతలు పూడ్చి వేసిన వైనం



**చేవెళ్ల నవంబర్ 07(ప్రజా జ్యోతి):** చన్వల్లి గ్రామానికి వెళ్లే రహదారిపై ఏర్పడ్డ గుంతలను పూడ్చాలని ఎన్నో ఏండ్లుగా ఎన్నోసార్లు అధికారులకు , ప్రజా ప్రతినిధులను కలిసి విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదు. దీనితో ఆ గ్రామానికి చెందిన యువత అంతా తమకు తోచినంత చందాలు వేసుకొని రోడ్డుపై గుంతలను పూడ్చారు. శుక్రవారం చేవెళ్ల మండలం పరిధిలోని చన్వల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతల మయం కావడంతో ప్రయాణికుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు సరిగా లేకపోవడంతో బస్సు సౌకర్యం కూడా అంతంత మాత్రమే ఉందని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. అధికారులకు గ్రామ ప్రజలు చాలా సార్లు కలిసి రోడ్డు బాగు చేయాలని విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు ఆ రోడ్డు శాంక్షన్ అయ్యింది అని కాంట్రాక్టర్ చేయడం లేదని సమాధానం చెబుతున్నారని అన్నారు. గుంతల మూలంగా ప్రమాదాలు చోటు చేసుకునే ప్రాణాలు పోయే ప్రమాదం ఉండడంతో చేసేదేమీ లేక ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ఆ గ్రామ యువకులంతా కలిసి తమకు తోచిన విధంగా చందాలు వేసుకొని రోడ్డుపై ఏర్పడిన గుంతలను మొరం మట్టితో పూడ్చి వేశారు. గ్రామానికి వెళ్లే రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులను చేశారు. ఇలా చాలాసార్లు గుంతలు పూడ్చమని అధికారులు ఇకనైనా స్పందించి గ్రామానికి వెళ్లే రోడ్డును బీటీ వేయాలని కోరారు. యువకులు చేసిన సామాజిక సేవను గ్రామస్తులు పలువురు అభినందించారు.



# జీఎంసి కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన




**కాప్రా జవహర్ నగర్ నవంబర్ 07 (ప్రజాజ్యోతి)** వందేమాతరం జాతీయ గీతానికి 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ ఎన్ వసంత ఆధ్వర్యంలో వందేమాతరం గీతం యొక్క 150 వార్షికోత్సవం ను మున్సిపల్ కార్యాలయం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతీయ సమైక్యత ఆత్మగౌరవాన్ని పెంపొందించిందని,ఆ తర్వాత కొద్ది కాలంలోనే ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారిందన్నారు. జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ మాధవచారి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పి లలిత, ఆర్ వో వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్స్ ,మున్సిపల్ సిబ్బంది మహిళా సంఘాల ఆర్పీలు పాల్గొన్నారు.

# జాతీయ గీతానికి 150 సంవత్సరాలు





**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చెబుతారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా జరిగే వేడుకల్లో భాగంగా ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ లో ఏసిపి గారి ఆధ్వర్యంలో వందేమాతరం ఆలాపన నిర్వహించినారు ఈ సందర్భంగా దేశం యొక్క అన్యోన్యత అనురాగం ఆప్యాయత ఒకటిగా ఉండాలని దేశం యొక్క ఐక్యత గొప్పతనాన్ని గుర్తు చేసుకుంటూ గీతాలాపన చేశారు ఈ కార్యక్రమంలో పిఎస్ సిబ్బంది ఏసీపి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బోయిన్‌పల్లి అంబేడ్కర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆనంద్ బాబు గౌడ్ జన్మదిన వేడుకలు వైభవంగా



**బోయిన్‌పల్లి, నవంబర్ 07 (ప్రజా జ్యోతి):** బోయిన్‌పల్లి అంబేడ్కర్ మార్కెట్ యార్డ్ పాలక మండలి చైర్మన్ ఆనంద్ బాబు గౌడ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు ఆనంద్ బాబు గౌడ్ చేత కేక్ కట్ చేయించి, భారీ గజమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకలలో బోయిన్‌పల్లి మార్కెట్ యార్డ్ పాలక మండలి సభ్యులు, అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆనంద్ బాబు గౌడ్‌ను శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేయించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. టపాసుల మోతల నడుమ, డీజే సౌండ్ మధ్య వేడుకలు ఘనంగా కొనసాగాయి.

# సైబరాబాద్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో సామూహిక గీతాలాపన





**సైబరాబాద్, నవంబర్ 7, 2025:** వందేమాతరం జాతీయ గేయం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం వందేమాతరం గేయాన్ని సామూహిక గానం నిర్వహించారు. సైబరాబాద్ సిఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ జె. ఎస్. కె. షమీర్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్, సిఏఆర్ హెడ్‌క్వార్టర్స్ పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీస్ సిబ్బంది వందేమాతరం గీతాన్ని ఆలపించి, జాతీయ గీతానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరంలో ఈ గీతం ప్రేరణగా నిలిచిన విధానాన్ని, దేశ ఐక్యతను బలోపేతం చేసే స్ఫూర్తిని సీనియర్ అధికారులు సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో సిఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏసీపీ అరుణ్, లా అండ్ ఆర్డర్ సిబ్బంది, ఆర్ఐలు శేఖర్, వెంకటరమణ, అనిల్ కుమార్, ఆర్ఎస్ఐ, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వందేమాతరం 150 ఏళ్ల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం

## సికింద్రాబాద్ అర్ పి ఎఫ్ ఆధ్వర్యంలో సామూహిక గానం



**సికింద్రాబాద్, నవంబర్ 7 (ప్రజా జ్యోతి ):** జాతీయ గీతం "వందే మాతరం" 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ అర్ పి ఎఫ్ కార్యాలయంలో ప్రత్యేక సామూహిక గాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 9:50 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో అర్ పి ఎఫ్ అధికారులు, సిబ్బంది, అర్ పి ఎస్ ఎఫ్ సిబ్బంది, హెూం గార్డులు, స్టేషన్ పరిసరాల్లో పనిచేసే వ్యాపారులు, పరిశుభ్రత సిబ్బంది మొత్తం కలిపి సుమారు 70 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో బి ఎస్ సరస్వత్, ఎం. వెంకటరెడ్డి ఇతర సిబ్బందితో కలిసి వందే మాతరాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వందే మాతరం దేశభక్తి భావాలను ఉత్తేజపరిచే జాతీయ గౌరవ గీతమని, దీని వారసత్వాన్ని యువతకు చేరవేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. జాతీయ గీతం వందే మాతరం భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో కీలక పాత్ర పోషించిన గీతమని, ఇవాళ కూడా అది దేశ ఏకతకు ప్రతీకగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

## అబ్దుల్లాపూర్ మెట్టులో వందేమాతరం గీతాలాపన



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 07 (ప్రజాజ్యోతి)** వందేమాతరం జాతీయ గీతానికి 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వై. అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అబ్దుల్లాపూర్ మెట్టు చౌరస్తాలో స్థానిక ప్రజలతో కలిసి వందేమాతరం గీతాన్ని ముక్తకంఠంతో ఆలపించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వై అశోక్ రెడ్డి మాట్లాడుతూ బకించంద్ర చటర్జీ రచించిన జాతీయ వందేమాతరం గేయం 2025 సంవత్సరానికి 150 వసంతాలు పూర్తి చేసుకుంటుందన్నారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని ఐక్యతను పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు మాధవరావు, బధ్యా నాయక్, ప్రియాంక రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# లబ్ధిదారునికి పిఎం జెజెబివై చెక్కు అందజేత

## చెక్కును అందజేసిన బ్యాంకు మేనేజర్ మాన్యనాయక్



**యాచారం, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):** మృతి చెందిన నామిని పేరున మంజూరైన చెక్కును బ్యాంకు మేనేజర్ మాన్య నాయక్ లబ్ధిదారునికి అందజేశారు. మొగుళ్ళవంపుకు చెందిన రేసు సువర్ణ యాచారం ఎస్బిఐ బ్యాంకులో కీర్తి పొదుపు లక్ష్మి మహిళా సంఘంలో సభ్యురాలుగా కొనసాగుతూనే ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజనలో చేరారు. కాగా ఈ ఏడాది సెప్టెంబర్ 14న సువర్ణ మృతి చెందారు. మృతి చెందిన సువర్ణ నామినీగా రేసు అచ్యుత్ రెడ్డి ఉన్నారు. ఆయన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం ద్వారా లభించే ప్రయోజనాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. 10 రోజుల వ్యవధిలోనే పిఎం జెజెబివై పథకం ద్వారా నామిని అచ్యుత్ రెడ్డికి రూ. 2 లక్షలు మంజూరయ్యాయి. మంజూరైన చెక్కును శుక్రవారం బ్యాంకు మేనేజర్ మాన్యా నాయక్.. బ్యాంకు, ఐకెపి సిబ్బందితో కలిసి లబ్ధిదారునికి అందజేశారు. మరణించిన సువర్ణ బ్యాంకులో ఖాతాదారులుగా చేరి పిఎం జెజెబివై పథకం ద్వారా వ్యక్తిగతంగా ఏడాదికి రూ. 436 పొదుపు చేసుకునేవారని మేనేజర్ చెప్పారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం ద్వారా లభించే ప్రయోజనాలను పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ఈశ్వర్, క్యాష్ ఆఫీసర్ బాలకృష్ణ, బ్యాంకు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

# సొంత నిధులతో సేవా కార్యక్రమాలు చేస్తున్న కట్ల శేఖర్ రెడ్డి



**శేరిలింగంపల్లి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి):** సొంత నిధులతో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నటువంటి యువ నాయకుడు కట్ల శేఖర్ రెడ్డి. యువ నాయకులలో ఇలాంటి సేవా గుణం ఉండటం అభినందనీయం, వీ జగదీశ్వర్ గౌడ్. ఇందిరానగర్ బస్తీ ప్రజలకు తక్కువ మొత్తంలో పెద్ద లాభాలు, పోస్ట్ ఆఫీస్ స్కీముల పట్ల అవగాహన కార్యక్రమం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, జన్మదిన శుభ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లోని ఇందిరానగర్అభయఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో కట్ల శేఖర్ రెడ్డి, సిద్ధార్థ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఇందిరానగర్ బస్తి ప్రజలకు, జనరల్ పిజిషన్, ఆర్థోపెడిక్, ఈ ఎన్ టి, డెంటల్, వంటి వైద్యు నిపుణులతో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ వీ జగదీశ్వర్ గౌడ్, విచ్చేసి మెగా ఉచిత వైద్య కార్యక్రమాన్ని ప్రారంభించారు, వీ జగదీశ్వర్ గౌడ్, కార్యక్రమాన్ని ఉద్దేశించి యువ నాయకులలో ఇలాంటి సేవా గుణం ఉండటం అభినందనీయం కాంగ్రెస్ పార్టీలో తనకు ఏలాంటి పదవులు లేనప్పటికీ తన సొంత నిధులతో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నటువంటి యువ నాయకుడు కట్ల శేఖర్ రెడ్డి, అంటూ అభినందించారు. ఈ సందర్భంగా కట్ల శేఖర్ రెడ్డి, మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన వైద్యం అందించి, వైద్యం పట్ల అవగాహన కల్పించడం కోసం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది, అలాగే చందానగర్ పోస్ట్ ఆఫీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములై పేద బలహీన వర్గాలకు పోస్ట్ ఆఫీస్ స్కీముల పట్ల అవగాహన కల్పిస్తూ ఇందిరానగర్ బస్తీ ప్రజలకు తక్కువ మొత్తంలో పెద్ద లాభాలు ఉండే స్కీములను అర్థమయ్యేలా వివరిస్తూ వారి బాధ్యతను మాతో పాటు కలిసి సేవా గుణంతో ముందుకు వచ్చినటువంటి చందానగర్ పోస్ట్ ఆఫీస్ సిబ్బందికి మరియు మదినగూడ సిద్ధార్థ హాస్పిటల్ వైద్య నిపుణులకు సిబ్బందికి, కృతజ్ఞతలు తెలిపారు, తదనంతరం ఇందిరానగర్ బస్తీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, జన్మదిన వేడుకలను కేక్ కట్ చేయించి, విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘుపతి రెడ్డి, కురిటి వెంకట్రావు, శివరాత్రి యాదయ్య, యూత్ కాంగ్రెస్ చందానగర్ 110 డివిజన్ ప్రెసిడెంట్ మధు కుమార్, ఇందిరానగర్ బస్తీ వాసులు పాల్గొన్నారు..



# వందేమాతరం జాతీయ గేయానికి....150 ఏళ్లు



**తలకొండపల్లి నవంబర్ 07 (ప్రజాజ్యోతి):** జాతీయ గేయం 'వందేమాతరానికి' 150సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న ఈ అద్భుతమైన గేయం 150సంవత్సరాల వేడుకలు 2025 నవంబర్ 7నుంచి 2026 నవంబర్ 7వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల ఆదేశించడం జరిగింది. జాతీయ గేయం 'వందేమాతరానికి' 150సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తలకొండపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, జూనియర్ కాలేజ్ విద్యార్థులు మరియు ఫ్రేండ్స్ యూత్ అధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు హాజరై వందేమాతరం గేయాన్ని ఆలపించారు. అనంతరం మండల కేంద్రములో దాదాపు 120 మీటర్ల జాతీయ పథకాన్ని ప్రదర్శన చేస్తూ విద్యార్థులు, నాయకులు ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. 1875 నవంబర్ 7న అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చరిత్ర చెబుతోందని వారు పేర్కొన్నారు. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చిందని గుర్తు చేసారు. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా సమాన గౌరవం ఇచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సత్యం, జెడ్పి హెచ్ఎస్ హెచ్ఎం లక్ష్మీదేవి, జూనియర్ కాలేజీ స్టాప్, సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ మోహన్ రెడ్డి రవీందర్ గౌడ్ మల్లేష్ పద్మ అనిల్ కోటీశ్వర్ దశరథం రమేష్ మహేష్ యాదయ్య విద్యార్థులు విద్యార్థినిలు గ్రామ ప్రజలు తదా ఇతరులు పాల్గొన్నారు



# రత్నంకు రాజకీయ బిక్షపెట్టిందే పట్లోళ్ల ఇంద్రారెడ్డి

**- పట్లోళ్ల కుటుంబంపై ఆరోపణలు చేయడం సరికాదు**
**- ఇంద్రారెడ్డి పుణ్యంతోనే జెడ్పీ చైర్మన్ అయ్యావ్**
**- చేవెళ్ల నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ దేశమోల్ల ఆంజనేయులు**




**చేవెళ్ల నవంబర్ 07(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం కు రాజకీయ భిక్ష పెట్టింది పట్లోళ్ల ఇంద్రారెడ్డి అని అలాంటి పట్లోళ్ల కుటుంబం పై రత్నం వ్యాఖ్యలు సరికావని చేవెళ్ల నియోజకవర్గం బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు దేశమోల్ల ఆంజనేయులు అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కె ఎస్ రత్నంకు రాజకీయ బిక్ష పెట్టింది మాజీ మంత్రి స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి అనే విషయాన్ని గుర్తు చేశారు. ట్రాక్టర్ డ్రైవర్ గా ఉన్న నిన్ను తీసుకొచ్చి జిల్లా పరిషత్ చైర్మన్ చేసింది ఇంద్ర రెడ్డి అని అన్నారు. తరువాత 2009లో సబితా ఇంద్రారెడ్డి సలహాలు సూచనలతో చేవెళ్లలో ఎమ్మెల్యేగా గెలుపొందావని గుర్తు చేశారు. బిఆర్ఎస్ యువనేత ఇంద్రన్న వారసుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పై అసభ్యకరంగా మాట్లాడడం సరికాదని దీనికి చేవెళ్ల ప్రజలు క్షమించరన్నారు. వార్డు సభ్యునిగా గెలవని కార్తీక్ రెడ్డి ఎంపీ గురించి మాట్లాడడం ఏంటి అని అన్న నీవు చేవెళ్ల నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన సంగతి మర్చిపోయావా అని ఎద్దేవ చేశారు. మూడుసార్లు ఓడిపోయి ఇలాంటి మాటలు మాట్లాడడానికి బుద్ధి ఉండాలి అన్నారు. చేవెళ్లలో అయినా ఎక్కడైనా కార్తీక్ రెడ్డి పై కానీ బిఆర్ఎస్ అభ్యర్థుల పైన పోటీ చేసి గెలిచి సత్తా నీకు ఉందా అని ప్రశ్నించారు. ప్రజలు నిన్ను నమ్మే స్థితిలో లేరన్నారు. చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి చెందిందంటే దానికి కారణం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వారి కుటుంబమేనాని అన్నారు. 15 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఆమె లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని గుర్తు చేశారు. పట్లోళ్ల కుటుంబం గురించి మాట్లాడే అర్హత నీకు లేదని గతాన్ని మర్చిపోయి వారి కుటుంబాన్ని గురించి మాట్లాడడం మంచి పద్ధతి కాదని నోరు అదుపులో పెట్టుకొని స్థాయిని మించి మాట్లాడొద్దని సూచించారు. చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి బీజాపూర్ హైవేపై చేసిన వ్యాఖ్యలు సరి అయినయి కావని రోడ్లు మంచిగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఎంపీగా గెలిచిన కొండ విశ్వేశ్వర్ రెడ్డి రోడ్డు పనులను వెంటనే ప్రారంభించేలా కృషి చేయాలని అలాగే చేవెళ్ల ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మండల ఉపాధ్యక్షుడు రామ గౌడ్, చేవెళ్ల మాజీ వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ నర్సింలు, ప్రభాకర్ రెడ్డి, మాణిక్య రెడ్డి, ఎల్లయ్య, ఆసిఫ్, పృధ్విరాజ్, ఉపేందర్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## ముద్దం సాయిబాబా యాదవ్ జన్మదిన వేడుకల్లో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్‌పల్లి, నవంబర్ 07 (ప్రజా జ్యోతి):** ముద్దం సాయిబాబా యాదవ్ జన్మదిన సందర్భంగా శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోయిన్‌పల్లి 119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముద్దం మహేష్ యాదవ్, ముద్దం మల్లికార్జున్ యాదవ్, వెంకటేష్ యాదవ్, శేఖర్ యాదవ్, మైపాల్ రెడ్డి, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతర గీతం దేశ సమైక్యతను చాటుకుంది

**-మూడుచింతలపల్లి మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్**
**మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో వందేమాతరం గీతాలాపన**



**శామీర్ పేట్, నవంబర్ 07, (ప్రజాజ్యోతి)** వందేమాతర గీతం దేశ సమైక్యతను చాటి చెప్పిందని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ అన్నారు. వందేమాతర%శీ% గేయం ఆలపించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గీతలాపన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బంకిమ్ చంద్ర చటర్జీ 1875లో నవంబర్ 7న ఈ స్వాతంత్ర ఉద్యమంలో అప్పట్లో ఈ గేయం స్వాతంత్ర ఉద్యమంలో కీలకంగా మారింది అన్నారు. అదే విధంగా 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు వందేమాతర గీతాలు పనిచేసే దేశ ఐక్యతను చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఉష, రెవెన్యూ ఆఫీసర్స్ రాజేశ్వర్ రెడ్డి, గౌతమీ ,శానిటేషన్ ఇన్స్పెక్టర్ మోహన్ సింగ్, బిల్ కలెక్టర్లు, ఎస్ ఎస్ ఆర్ స్కూల్ విద్యార్థులు, ఇర్మయ్య, గ్రామ పెద్దలు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆశీస్సులు అందరిపై ఉండాలి

**- శ్రీనివాసులు గురుస్వామి**
**- అయ్యప్పస్వామి శరణు ఘోష భజనలు చేస్తూ కొనసాగుతున్న పాదయాత్ర**
**- అన్నదాన ప్రభువు విమల శ్రీనివాస్**





**చేవెళ్ల నవంబర్ 07(ప్రజా జ్యోతి):** అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని శ్రీనివాసులు గురు స్వామి అన్నారు. శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో పల్గుట్ట ఆంజనేయస్వామి దేవాలయం నుంచి శబరిమలై అయ్యప్ప స్వామి సన్నిధికి ప్రారంభమైన అయ్యప్ప స్వాముల పాదయాత్ర శుక్రవారం తమిళనాడు రాష్ట్రం శ్రీరంగం పట్టణ సమీపానికి చేరుకున్నారు. అయ్యప్ప స్వాములకు కే విమల శ్రీనివాస్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హైదరాబాద్ పాదయాత్ర చేస్తూ వెళ్తున్న స్వాములకు బిక్ష కార్యక్రమం అల్పాహారం ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ.. లోక కళ్యాణం కోసమే అయ్యప్ప స్వాముల మహాపాదయాత్ర అని అన్నారు. కార్తీక మాసంలో అన్నదానం చేయడం చాలా విశేషం శుభప్రదం అని అన్నదాన ప్రభువు విమల శ్రీనివాస్ స్వామికి ఎల్లవేళలా స్వామి వారి ఆశీస్సులు ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఊరెళ్ళ రాంప్రసాద్ గురుస్వామి, కందవాడ వెంకటేష్ గురు స్వామి పలుగుట్ట కృష్ణస్వామి వెంకటయ్య స్వామి మురళి గౌడ్ స్వామి, లక్ష్మణ్ సేటు స్వామి, సుమన్ గౌడ్ స్వామి, మహేందర్ స్వామి నస్కల్ వెంకటేష్ గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు దేశభక్తిని ఐక్యతను పెంపొందించుకోవాలి

**- చేవెళ్లలో వివిధ పాఠశాలల్లో వందేమాతరం గీతాలాపన కార్యక్రమం**



**చేవెళ్ల నవంబర్ 07(ప్రజా జ్యోతి):** విద్యార్థులు దేశభక్తిని ఐక్యతను పెంపొందించుకోవాలని శ్రీ సాయి చైతన్య ఉన్నత పాఠశాల, నవ చైతన్య, సాంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ లు అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సాయి చైతన్య ఉన్నత పాఠశాల, నవ చైతన్య ఉన్నత పాఠశాల సాంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్లో వందే మాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వందేమాతర గీతాలా పన కార్యక్రమాన్ని నిర్వహించారు. బంకిం చంద్ర చటర్జీ రచించిన వందేమాతర గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుందని అన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, వందేవ ాతరం గీతాన్ని సమూహంగా ఆలపిస్తూ దేశభక్తి స్ఫూర్తిని ప్రదర్శించారు. విద్యార్థుల్లో దేశ ప్రేమ, ఐక్యత, సాంస్కృతిక గౌరవం పెంపొంది ంచుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యాక్సిడెంట్ లకి అడ్డాగా మారిన బీజాపూర్ హైవే

**మొయినాబాద్: నవంబర్ 07 (ప్రజా జ్యోతి)**
బీజాపూర్ రహదారిపై మరో ప్రమాదం చోటు చేసుకుంది, ఈ సంఘటన మొయినాబాద్ మున్సిపాలిటీలోని హిమాయత్ నగర్ ఇండియన్ పెట్రోల్ బంక్ ముందు జరిగింది, శుక్రవారం సాయంత్రం వేళలో ముందు వెళ్తున్న బస్సును మరో బస్సు వెనుక నుండి ఢీకొనడంతో బస్సు ముందు భాగం నుజ్జుగా అయింది, భాస్కర్ మెడికల్ కాలేజీకి చెందిన బస్సు %యూ 07 ఖూ% 2182 బస్సు వెనుక నుండి మరో బస్సులో ఢీ కొట్టింది, ఈ ప్రమాదంలో విద్యార్థులకి ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు, బస్సు ముందు బాగా నజ్జునుజగా మారింది, బస్సులో ఉన్న విద్యార్థులను మరో బస్సులో పంపించారు, బీజాపూర్ హైవేపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి, అవి కూడా బస్సులకే జరుగుతుండడంతో జనాలు భయంతో అధోలన చెందుతున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం బీజాపూర్ హైవే పనులు పూర్తి చేయాలి,



# ఇంటి నుంచి కార్యాలయానికి వెళ్లిన వ్యక్తి అదృశ్యం

**- బోయిన్‌పల్లి పీఎస్ లో కేసు నమోదు**

**బోయిన్‌పల్లి, నవంబర్ 07 (ప్రజా జ్యోతి):** ఇంటి నుంచి కార్యాలయానికి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సీతారాంపురంలో నివాసం ఉంటున్న కే. సాయికుమార్ (30) ప్రైవేటు ఉద్యోగి. గత నెల 31న తాను పనిచేసే కార్యాలయానికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినప్పటికీ ఎక్కడా కనబడకపోవడంతో గురువారం బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ప్రకారం, సాయికుమార్ గతంలోనూ ఇలాగే ఇంటి నుంచి వెళ్లి కొన్ని రోజుల తర్వాత తిరిగి వచ్చిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## విద్యార్థిని అదృశ్యం

**బోయిన్‌పల్లి, నవంబర్ 07 (ప్రజా జ్యోతి):** బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో మరో అదృశ్య ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ బోయిన్‌పల్లి వల్లభ్‌నగర్‌కు చెందిన సైదా బేగం (20) డిగ్రీ చదువుతున్న విద్యార్థిని. శుక్రవారం తెల్లవారుజామున కుటుంబసభ్యులు నిద్రలో ఉండగా ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు స్నేహితులు, బంధువుల ఇళ్లలో వెతికినా ఎక్కడా కనబడకపోవడంతో బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఏవిఎన్ అగస్త్య స్కూల్ బస్ డ్రైవర్ నిర్లక్ష్యం

**బాలుడికి త్రుటిలో తప్పిన ప్రాణాపాయం**



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 07 (ప్రజా జ్యోతి)** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరు చౌరస్తాలో శుక్రవారం సాయంత్రం ఓ బాలుడు ప్రాణాపాయం నుండి తృటిలో తప్పించుకున్న సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శ్యామ్(6) అనే బాలుడు ఏవిఎన్ అగస్త్య విద్యా సంస్థకు చెందిన బస్సు వెనుక బైక్ పై తన తండ్రితో కలిసి ఉన్నాడు. ఈ క్రమంలో బస్సు డ్రైవర్ వెనుక ముందు ఎవరైనా ఉన్నారా అని కనీసం గమనించకుండా నిర్లక్ష్యంగా తన బస్సును రివర్స్ తీశాడు. బస్సు రివర్స్ లో వస్తున్న విషయాన్ని గమనించిన బాలుడు తండ్రి అప్రమత్తమై పక్కకు తప్పుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. అక్కడే ఉండి ఇదంతా గమనిస్తున్న స్థానికులు అక్కడకు చేరుకొని బస్సు నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్ బస్సును వెనుకకు తీసుకునే క్రమంలో బస్సు చుట్టుపక్కల ఎవరైనా ఉన్నారా అనే విషయాన్ని డ్రైవర్ గమనించకపోవడం ఏంటని నిలదీశారు. బస్సు డ్రైవర్ల నిర్లక్ష్యంతో నిండు ప్రాణాలు గాల్లో కలిసే అవకాశాలు ఉంటాయని డ్రైవింగ్ సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని వారన్నారు. ఈ క్రమంలో అక్కడ కొద్దిసేపు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.

ఉత్తమ సంస్కృత పండిత పురస్కార అవార్డు గ్రహీత కు ఘన సన్మానం.

## శ్రీరంగాచార్య 21వ స్మారక పురస్కార గ్రహీత డా: లంక వెంకట సుబ్రహ్మణ్యేశ్వర శర్మ.



**బోయిన్ పల్లి ,నవంబర్ 07 (ప్రజా జ్యోతి) :** శ్రీమాన్ మరింగ్ అంటి శ్రీ రంగాచార్య 21వ స్మారక పురస్కార ప్రధాన సందర్భంగా శ్రీ వెంకటేశ్వర వేదాంతవర్ధిని సంస్కృత కళాశాలలో అధ్యాపకుడిగా చేయుచున్నటువంటి డాక్టర్ లంక వెంకట సుబ్రహ్మణ్యేశ్వర శర్మకు ఉత్తమ సంస్కృత పండిత పురస్కార గ్రహీతగా సన్మానం చేశారు. అదేవిధంగా గత సంవత్సరం బిఏ తృతీయ సంవత్సర విద్యార్థి అయినటువంటి నగేష్ నాయుడుకి ఉత్తమ సంస్కృత విద్యార్థి ప్రోత్సాహక పురస్కారము ఇవ్వడం జరిగింది. శ్రీమాన్ శ్రీ మరింగ్ అంటి శ్రీరంగాచార్యస్ మారక సమితి అధ్యక్షులు అయినటువంటి శ్రీమాన్ విజయసారథికి వారి యొక్కకుటుంబ సభ్యులకు, బృందానికి ధన్యవాదములు తెలిపారు. మరియు శ్రీ వెంకటేశ్వర వేదాంత వర్ధిని సంస్కృత కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సురేందర్, అధ్యాపక బృందం, విద్యార్థులు, అభినందనలు తెలిపారు.

# జూబ్లీహిల్స్ లో బిజెపి గెలుపు ఖాయం

**- చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**

**- జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యేతో కలిసి ప్రచారం నిర్వహించిన చేవెళ్ల బిజెపి నాయకులు**





**చేవెళ్ల నవంబర్ 07(ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపు ఖాయమని చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నంతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో 10 ఏండ్లు టిఆర్ఎస్ ప్రభుత్వం రెండేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన చూసి ప్రజలు విసిగిపోయారని ఆ రెండు పార్టీలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని జూబ్లీహిల్స్ లో బిజెపి గెలుపు ఖాయమని అన్నారు. ప్రజలంతా ప్రధాని మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని దేశ రక్షణకు బిజెపి పార్టీ ఎంతో కృషి చేస్తుందని జూబ్లీహిల్స్ అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమని తెలిపారు. జూబ్లీహిల్స్ ప్రజలంతా బిజెపి పార్టీకే ఓటు వేసి దీపక్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, అశోక్, కరుణాకర్ గౌడ్, అత్తిలి ప్రశాంత్ రెడ్డి, శేఖర్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం గీతం స్ఫూర్తిని భావితరాలకు అందించాలి

**- ఎంపీడీవో రాధారాణి**

**- సామూహిక వందేమాతర గీతం ఆలాపన**




**యాచారం, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):** నాడు స్వాతంత్ర ఉద్యమంలో స్వాతంత్రోద్యమ మహనీయులకు, వీరులకు వందేమాతర గీతం స్ఫూర్తినిచ్చిందని ఎంపీడీవో రాధా రాణి చెప్పారు. వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఇతర అధికారులు సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. వందేమాతర గీతానికి నేటికీ 150 ఏళ్లు నిండాయని ఎంపీడీవో అన్నారు. నాడు స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతర గీతం స్ఫూర్తితో ఆచరణాత్మక విధానాలను అనుసరిస్తూనే జాతీయోద్యమ మహనీయులు స్వాతంత్ర్యాన్ని సిద్ధింప చేశారని చెప్పారు. వందేమాతరం గీతం స్ఫూర్తితో నాటి మహనీయుల త్యాగాలు శ్లాఘించదగినవని, మరువలేనివని చెప్పారు. వందేమాతర గీతం స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు నివారణపై ప్రత్యేక క్యాంపులు

**-తాండూరు ఏరియా ఆసుపత్రిని సందర్శించిన జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ సదానందం**

**-ఈనెల 15 వరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు**



**తాండూరు నవంబర్ 7 ప్రజా జ్యోతి: –** జిల్లా పశువైద్య శాఖ అధికారి డాక్టర్ సదానందం తాండూరు మండల పరిషత్తు ఆవరణలోని పశు వైద్య శాల ఏరియా ఆసుపత్రిని శుక్రవారం రోజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతనెల 15 నుండి ఈనెల 15 వం–కు జిల్లావ్యాప్తంగా పసులకు గాలికుంటూ నివారణ కోసం (టీకాలు) వ్యాక్సిన్ వేసే కార్యక్రమం ఉంటుందని చెప్పారు. శుక్రవారం రోజు తాండూర్ సబ్ డివిజన్ పరిధిలోని తాండూరు మండలం జినుగుర్తి గ్రామ సమీపంలోని ఏకలవ్య ఫౌండేషన్ ప్రాంగణంలో గల గోశాలను సందర్శించి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగిందని చెప్పారు. అక్కడ సుమారుగా 70 వరకు పశువులు ఉన్నాయని గుర్తు చేశారు. అలాగే బషీరాబాద్, యాలాల మండలాలను సందర్శించానని చెప్పారు. తాండూరు మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలోని ఏరియా పశువైద్యశాల పూర్తిగా శిథిలవస్తకు చేరడంతో నూతన భవనం నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్కు ప్రత్యేక లేఖ రాశామని చెప్పారు. త్వరలోనే నూతన భవనం నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# చేవెళ్ల బస్సు ప్రమాద బాధితులకు రూ.కోటి పరిహారం ఇవ్వాలి

**- గాయపడ్డ వారికి పది లక్షలు ఇవ్వాలి,**

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత,**



**యలాల్ నవంబర్ 7 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన సంఘటన జరిగాక రోడ్ల మరమ్మత్తు సోయిలేని ప్రభుత్వం పై తెలంగాణజాగృతి అధ్యక్షురాలు కవిత నిప్పులు చేరిగారు. చేవెళ్ల బస్సు ప్రమాద సంఘటనలో మరణించిన 19 మందికి ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం పేర్ కంపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన ముగ్గురు అక్కచెల్లెళ్ల తండ్రి ఎల్లయ్య గౌడ్ వారి కూతుర్లు తనుషా సాయి ప్రియ,నందిని, కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ....చేవెళ్ల బస్సు ప్రమాదం జరగడానికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆమె రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ప్రమాదం జరిగిన తర్వాత రోడ్లు మరమ్మత్తులు చేపట్టడం ఏమిటని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ముందే ఈ రోడ్డు మరమ్మత్తు చేపట్టితే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని, 19 మంది కుటుంబాలు రోడ్డున పడేవి కావని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.